# 2

# మూడు యెరూషలేములు: "ఆదర్శ ప్రాయమైనది," "నిజమైనది," మరియు విమోచింపబడినది

## (యెషయా 2-4)

### అంశము (2:1)

యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడైన యెషయాకు దర్శనమువలన కలిగిన దేవోక్తి.

2వ అధ్యాయం మొదటి దానివలెయున్నది. ఈ అధ్యాయం ప్రవచనాలకు నాంది పలికినట్లుగా ఉన్నది ఎందుచేతనంటే మొదటి అధ్యాయం దీనికి పరిచయంగా ఉంది.[1] "చూచెను" అనే దానికి హెబ్రీ పదం 1:1లో ఉన్నట్లుగానే యున్నది "దైవ ప్రకటనవల్ల గ్రహించబడింది."[2] యెషయా పరిచర్య యూదా, యెరూషలేముకు అనుబంధంగా సాగింది. ఇశ్రాయేలు ఉత్తర రాజ్యాలు ఈ సమయానికల్లా చివరి దినాల్లో యున్నది. అది క్రీ.పూ. 722లో అష్షూరు వారి చేతుల్లో పతనం కాబోవుచున్నది.

### "ఆదర్శ ప్రాయమైన" యెరూషలేము (2:2-4)[3]

ఈ ప్రవచనం మీకా 4:1-3లో ఉన్న ప్రవచనం లాగానే యున్నది. ఆచారపరంగా అది మెస్సీయాకు సంబంధించిన ప్రవచనం అని ఉద్దేశించబడినది.[4] కాని John T. Willis అనే అతడు అది మెస్సీయాకు సంబంధించినది కాదని స్పష్టంగా చెబుతున్నాడు. ఒకవేళ గనుక అది వాస్తవమైతే "2-4 వచనాలు యెరూషలేములో సాధారణంగా పాడే అందరికి పరిచయమైన పాటయని మనం అర్థం చేసుకోవాలి. ఈ పాట భావం ఎలావుంటున్నదంటే దేవుడు తమను ధర్మశాస్త్రాన్ని లేదా ఆయన వాక్కును లోకానికి అందించడానికి ఏర్పాటు చేసుకున్నాడు అన్న యూదుల ప్రత్యక్ష నమ్మకానికి నిదర్శనంగా ఆ పాట భావం ఉన్నట్లున్నది."[5] అది యింకా నెరవేర్చబడలేదు ఎందుచేతనంటే అది అలా నెరవేర్చబడాలంటే అది వినేవారి స్పందన మీదనే ఆధారపడియున్నది, వారు దేవుని బోధకు పెదవి విరిచారు. హేళన భావంతో నిలిచియున్నారు.[6] అతనింకా యిలా అన్నాడు,

> ఇక్కడ యెషయా యూదా ప్రజలకు ఒక గొప్ప వాస్తవాన్ని తెలియజేస్తున్నట్లున్నది. 2-4 వచనాల్లో యిమిడియున్న భావం ఎంతో షరతులతో కూడుకొనియున్నది ఎలాగంటే వారు దేవుని వాక్యానికి అనుగుణంగా జీవించడంపై ఆధారపడియున్నది. వాళ్ళలోనే "వెలుగు" లేకపోతే వారు "దేవుని" వెలుగును యితరులతో ఎలా పంచుకోగలరు. అందుకే ఇక్కడ గ్రహించవలసిన విషయాలేమంటే "యాకోబు ఇల్లు" (సంఘం కాదు)

ప్రభువు యొక్క వెలుగులో నడువవలసియున్నది, అనగా పాత నిబంధన ప్రకారం అది నెరవేర్చబడవలసియున్నది.[7]

ఒకవేళ Willis' గారి అభిప్రాయాన్ని ప్రక్కన పెట్టినప్పటికి వాస్తవమైన విషయమేమంటే ఇది మెస్సీయా రాకను గురించి ఆయన స్థాపించే రాజ్యమును గురించిన ఆత్మీయ భావం వివరించబడి యున్నది.

> అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున
> స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును
> ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు
> ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము
> యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును
> జనములు గుంపులు గుంపులుగా వచ్చి
> – యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి
> ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును
> మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు.
> ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును
> అనేక జనములకు తీర్పుతీర్చును
> వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను
> తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు
> జనముమీదికి జనము ఖడ్గమెత్తక యుండును
> యుద్ధముచేయ నేర్చుకొనుట ఇక మానివేయును (2-4 వచనాలు).

రెండవ వచనంలో "ఆఖరి దినాల్లో" అనే పదజాలం శ్రోతలను చదువరులను ఉద్దేశించి స్పష్టంచేసినట్లుంటున్నది. అంటే యిప్పుడు ఉన్నట్లుగా పరిస్థితులు భవిష్యత్‌లో ఉండవు అని.[8] ఎలాగైనా క్రొత్త నిబంధనలో క్రీస్తు రాకతో ప్రారంభమయినాయి అన్న భావంతో భాషాంతరీకరించబడింది (అపొస్తలుల కార్యములు 2:17; హెబ్రీయులకు 1:2; 1 పేతురు 1:5, 20 చూడు). Edward J. Young ఈ కాలం లేదా దినములు మూడు భాగాలుగా విభజించబడింది అంటున్నాడు: పాత నిబంధన తరం; మెస్సీయా దినములు, మరియు అంత్య దినాలు, ఇంకా ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాడు "అంత్య దినాలు" అనగా క్రీస్తు రెండవ రాకడవరకు క్రైస్తవ సంఘ యుగము అని.[10]

"దేవుని మందిర పర్వతములు" అనే మాటలు యెషయా రోజులనాటి అతని సమకాలికులు సీయోను పర్వతము అని గుర్తించారు (18:7; 37:32) నిబంధన మందసాన్ని దావీదు యెరూషలేమునకు తీసుకొనివచ్చాడు, సొలొమోను సీయోను పర్వతము మీద ఆలయం నిర్మించాడు (2 సమూయేలు 6:12-19; 1 రాజులు 8:1-10). ఇదే స్థలంలో దేవుడు తనను ఆరాధించే ప్రజలను కలుసుకున్నాడు. "సీయోను" అనే మాట ఆత్మీయ అర్థం ప్రవచనాత్మకంగా చూస్తే ఈ రోజుల్లో దేవుడు తన ప్రజలతో తన సన్నిధినివుంచడం అనేదానికి సూచనగాయున్నది:

> ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకును, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడి యున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన

దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు (హెబ్రీయులకు 12:22-24).

ఈ పరిశుద్ధ పట్టణం గురించి ప్రవక్త యిలా చెబుతున్నాడు, "అన్ని దేశములు యిదే ప్రవాహంలో కలిసిపోతాయి." అతని సంతతి ద్వారా భూమిమీద జనాంగము ఆశీర్వదించబడుతుంది దేవుడు అబ్రాముకు వాగ్దానం దేశాడు (ఆదికాండము 12:3; 18:18). తరువాత ఆ వాగ్దానం ఇస్సాకుకు అతని తరువాతి వారికి సంతరింపబడింది (ఆదికాండము 26:4). ఇదే వాగ్దానాన్ని అన్యజనులైనవారికి (యూదులు కానివారికి) వారి సువార్తను అంగీకరించివారికి పౌలు ఆపాదిస్తున్నాడు:

కాబట్టి విశ్వాససంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి. దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని లేఖనము ముందుగా "నీయందు అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు" అని అబ్రాహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను (గలతీయులకు 3:7, 8).

3వ వచనంలో, "ఆయన మనకు బోధించునట్లు" "మనం నడచుకోవాలి" అని మనకు బోధించబడినది. ఆయన "మార్గములు" ఆయన "మార్గంలో నడవడాని" కోసం సత్యాన్ని తెలుసుకోవడం యొక్క ఉద్దేశమేమంటే ఆ విధంగా జీవించడం కోసం.

తర్వాత, యెషయా యిలా అన్నాడు, "సీయోనునుండి ధర్మశాస్త్రము బయలువెడలును, ప్రభువు వాక్యం యెరూషలేమునుండి బయలు వెడలును." ఈ "ధర్మశాస్త్రం" గురించి Paul Butler అనే అతడు యిలా అన్నాడు,

ఇక్కడ చెప్పబడిన "ధర్మశాస్త్రం" మోషేకు సంబంధించినది కాదు ఎందుకంటే అది సీనాయి కొండనుండి బయలు వెడలినది. ఇది "క్రీస్తు యేసు జీవితంలోని ఆత్మీయ ధర్మశాస్త్రం అది స్వచ్ఛమైన విమోచనా ధర్మశాస్త్రం" అది యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది (పోల్చు లూకా 24:47).[11]

దేవుని రాజ్య పట్టణ పురవాసులైనవారి స్వభావ లక్షణాలను గురించి 4వ వచనం తెల్పుచున్నది. మెస్సీయా శాంతి రాజుగాయున్నా (సమాధాన కర్త) (9:6, 7) ఆయన జన్మను గురించి ప్రకటన చేయబడిన వాక్య భాగం (లూకా 2:14), "ఆయన ప్రజలు సమాధానమును వెదకి వెంటాడుతారు" (1 పేతురు 3:11; కీర్తనలు 34:14 చూడు).

## "నిజమైన" యెరూషలేము (2:5-4:1)

### యెరూషలేము నేరారోపణ (2:5-11)

యెరూషలేము యూదా ప్రజలమీద యెషయా నేరారోపణ చేయడం కొనసాగిస్తునే యున్నాడు. "అసలు సిసలైన" యెరూషలేము యొక్క నిజ రూపాన్ని చిత్రించుచున్నాడు. అది అతని కాలంనాటి యెరూషలేము. 1వ వచనం నుండి 4 వచనం వరకు వివరించబడిన అప్పటి యెరూషలేముకు చెందినట్లుగా లేదు. ప్రజల పాపాలు ఎంత విపరీతమైనాయంటే

చివరకు దేవుడే వారికి వ్యతిరేకంగా తీర్పు తీర్చడానికి దిగివచ్చినట్లున్నది.

యాకోబు వంశస్థులారా, రండి
మనము యెహోవా వెలుగులో నడుచుకొందము.
యాకోబు వంశమగు ఈ జనము తూర్పున నుండిన జనుల సంప్రదాయములతో నిండుకొనియున్నారు.
వారు ఫిలిష్తీయులవలే మంత్ర ప్రయోగము చేయుదురు
అన్యులతో నివాసము చేయుదురు గనుక నీవు వారిని విసర్జించి యున్నావు.
వారి దేశము వెండి బంగారములతో నిండియున్నది వారి ఆస్తి సంపాద్యమునకు మితిలేదు.
వారి దేశము గుఱ్ఱములతో నిండియున్నది వారి రథ ములకు మితిలేదు.
వారి దేశము విగ్రహములతో నిండియున్నది
వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసిన దానికి సమస్కారము చేయుదురు
అల్పులు అణగద్రొక్కబడుదురు ఘనులు తగ్గింపబడుదురు
కాబట్టి వారిని క్షమింపకుము.
యెహోవా భీకరసన్నిధినుండియు ఆయన ప్రభావ మహాత్త్యమునుండియు బండ బీటలోనికి దూరుము మంటిలో దాగి యుండుము.
నరుల అహంకారదృష్టి తగ్గింపబడును
మనుష్యుల గర్వము అణగద్రొక్కబడును
ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును.

అసలైన యెరూషలేము పై భవిష్యత్‌లో రాబోవు ఆశీర్వాదాల గురించి 1 నుండి 4 వచనాల్లో వివరించబడినదాన్ని 5వ వచనం కలపడం ద్వారా అది మనకెంతో వివరణాత్మ కంగా కనబడుతుంది. యెరూషలేం "ప్రభువు వెలుగులో నడిచే ప్రజలకు" యిదొక గొప్ప ఆహ్వానం. అంటే వారి చుట్టూవున్న దేశాల విధానాన్ని వారు పూర్తిగా అనుసరిస్తు నడుస్తున్నారని వెల్లడి అవుచున్నది.

6 నుండి 8వ వచనం వరకు "తూర్పు దిక్కునుండి వచ్చే ప్రభావాన్ని" దాని నాశనకరమైన రీతి వివరించబడింది. గొప్ప గొప్ప వాణిజ్య మార్గాలు యూదాగుండా పయణమై ఉత్తరంగా దక్షిణంగా తూర్పుపడమరలుగా నాగరికతలను సంయుక్త పరుస్తు పేరుగాంచింది. తూర్పు తీరాల నవనాగరికత (బబులోను, అష్షూరు, మరియు పర్షియా) చూస్తున్న ఇశ్రాయేలు గొఱ్ఱె ల కాపరులకు కళ్ళు జిగేలుమన్నాయి. వారిలోని ఆధునిక విధానమైన మెళకువలు, సోదె చెప్పేవారు విగ్రవీగుడు, వాణిజ్యవేత్తల మోసపు విధానాలు, వారి వారి సైన్యాల ధీరత్వం అలాగే, విచ్చలవిడిగా సాగుతున్న వారి విగ్రహారాధనలు యూదా ప్రజలకు మత్తు కలిగించే విధానంగా ప్రభావితులను చేస్తున్నాయి.

ఈ వాణిజ్య వేత్తలనుండి సంపాదించుకున్న "విస్తారమైన భోగభాగ్యాలు, వస్తు సామాగ్రితో పాటు యూదా "విస్తారమైన విగ్రహాలతో పూర్తిగా" నిండిపోయింది. యెషయా దినాల్లో ఉత్తర దక్షిణ ప్రాంతాలు పూర్తిగా విగ్రహాలమయమై పోయాయని వివరించబడింది (10:10, 11) విగ్రహారాధనకు వ్యతిరేకంగా ప్రవక్త ప్రజలను బహు కఠినంగా గద్దిస్తూనే యున్నాడు.[12]

"వారిని క్షమించవద్దు" (9 వచనం) అంటూ యెషయా హెచ్చరిస్తున్నాడు. ప్రజలు గనుక దేవుని ప్రేమకు పాత్రులు కావాలి అనేది జరగాలి అంటే యూదాలోని నిర్దేవులైన నాయకులను

పూర్తిగా తుడచివేయాలి, ఎందుచేతనంటే వీరే ప్రజలను దారిమళ్ళిస్తున్నారు కాబట్టి.

తరువాత మనం చదివేది "ప్రభువు యొక్క ఉగ్రత" (10 వచనం). హెబ్రీయులకు 10:31 హెచ్చరిక చేస్తూ జీవముగల దేవుని చేతుల్లో పడడం భయంకరమైన సంగతి అని వాదిస్తుంది. ఎవరైతే ఆయన దయను తిరస్కరిస్తారో వారికి విరుద్ధంగా దేవుని న్యాయం ఉంటుంది (చూడు యోహాను 5:28, 29).

"నరుల అహంకారదృష్టి" (11 వచనం). యూదా ప్రజలు నేర్చుకొనవలసిందంతా ఒక విషయం "నాశనమునకు ముందు గర్వము నడచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును" (సామెతలు 16:18). తీర్పు దినాన ప్రతిఫలం పొందే సమయంలో "ప్రభువు ఒక్కడు మాత్రమే ఘనపరచబడతాడు."

యెషయా యొక్క సేవా పరిచర్య ప్రారంభమవడానికి ఆధారమేమనగా "ప్రభువు యొక్క అధికారం ఆయన మహోన్నతను" గూర్చిన దర్శనాన్ని అతడు చూడడంవల్లనే (6:1–3 చూడు). ఇది ప్రవక్తను ఘనునిగా చేసిన ఒక అనుభవం. అది ప్రవక్తకు మాత్రమే కాదు మనకు కూడ. ఒక హెచ్చరిక అదేమనగా సేవ అనే దాంట్లో ఏలాంటి అతిశయము పొంగిపోవడం అనేదానికి తావే లేదు.

**ప్రభువు దినము (2:12–22)**

దేవుని యొక్క తీర్పు అవిధేయులైన వారిమీదికి ఎలా దిగివస్తుందో ఎంతో స్పష్టంగా యెషయా వివరిస్తున్నాడు. అతడు యూదాలోను యెరూషలేములోను జీవిస్తున్నవారికి ఒక సహకరణగా వివరిస్తున్నాడు,

అహంకారాతిశయముగల ప్రతిదానికిని ఔన్నత్యము గల ప్రతిదానికిని
విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు.
అవి అణగద్రొక్కబడును.
ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములకన్నిటికిని
బాషాను సిందూర వృక్షములకన్నిటికిని
ఉన్నత పర్వతములకన్నిటికిని ఎత్తయిన మెట్లకన్నిటికిని
ఉన్నతమైన ప్రతిగోపురమునకును బురుజులుగల ప్రతి కోటకును
తర్షీషు ఓడలకన్నిటికిని రమ్యమైన విచిత్ర వస్తువుల కన్నిటికిని
ఆ దినము నియమింపబడియున్నది.
అప్పుడు నరుల అహంకారము అణగద్రొక్కబడును
మనుష్యుల గర్వము తగ్గింపబడును
ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును
విగ్రహములు బొత్తిగా నశించిపోవును.
యెహోవా భూమిని గజగజ వణికింప లేచునప్పుడు ఆయన భీకర సన్నిధినుండియు
ఆయన ప్రభావ మహాత్మ్యమునుండియు
మనుష్యులు కొండల గుహలలో దూరుదురు నేల బొరియలలో దూరుదురు
ఆ దినమున యెహోవా భూమిని గజగజ వణికింప లేచునప్పుడు
ఆయన భీకర సన్నిధినుండియు ఆయన ప్రభావ మహాత్మ్యమునుండియు
కొండల గుహలలోను బండబీటలలోను
దూరవలెనన్న ఆశతో నరులు తాము పూజించుటకై

చేయించుకొనిన వెండి విగ్రహములను సువర్ణ విగ్రహములను
ఎలుకలకును గబ్బిలములకును పారవేయుదురు.
తన నాసికారంధ్రములలో ప్రాణముకలిగిన నరుని లక్ష్యపెట్టకుము;
వానిని ఏ విషయములో ఎన్నిక చేయవచ్చును? (12–22 వచనాలు).

12వ వచనంలో "సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు." John N. Oswalt ఎంతో వివరణాత్మకంగా వివరిస్తున్నాడు,

> ప్రభువు దినం గురించి చెప్పటమే ప్రవక్తల ప్రధానమైన అంశం (13:6; ఆమోసు 5:18, 20; యోవేలు 1:15; 2:1, 11, 31; జెఫన్య 1:7, 14; జెకర్యా 14:1; మలాకీ 3:23 [ఆంగ్లం 4:5]). ఇక్కడ వాడబడిన పదము దేవుడు తన ప్రజలకు తన మహిమను కనపరుస్తూ వారి దేశమును ఎంతగా ఆశీర్వదించుటకు సమయం కొరకు వేచియున్నాడోనన్న సాధారణమైన అర్థాన్ని యిస్తుంది. కాని ప్రవక్త వాక్కును బట్టి దేవుని దినం అనేది ఎంతో భయము నాశనానికి దిగివస్తుందని, ఇది అంతా ఆయనకే ఆశీర్వాదములకు సమయం సమకూడుతున్నదని స్పష్టం చేస్తుంది (ఆమెసు 8:11; యెషయా 11:10; 12:1; జెకర్యా 14:1; మలాకీ 3:23 [ఆంగ్లం 4:5]). ఇక్కడ ప్రవక్తలు ఒక సత్యాన్ని వెల్లడి చేస్తున్నారు. దేవుడు ఇశ్రాయేలు ప్రజలను తన కొరకు ప్రత్యేకించుకొన్నంత మాత్రానా ఆయన ప్రేమ వారిపై కుమ్మరించబడుతున్నదని వారు భావించటానికి వీలులేదు.[13]

తీర్పు అనునది "అందరి మీద" సమానంగా దిగివస్తుంది (13–16 వచనాల) వరకు దాన్ని వివరించడానికి యెషయా "కేదారు లెబానోను," "భాషాను ఎత్తైన పర్వతాలను," "ప్రతి కోటల శిఖరాలను," "భద్రపరచబడిన గవునులను" మరియు "తర్షీషు ఓడలను" గురించి ప్రస్తావిస్తూ దేవుని యొక్క తీర్పును వివరిస్తున్నాడు. కళ్ళకు కట్టినట్టుగా చూపుచున్నాడు. కేదారు మరియు లెబానోను, బాషాను మ్రానులను గురించి యూదులు ఎంతో ముచ్చటగా సంభాషించుకునేవారు (చూడు కీర్తన 92:12; 104:16 యెహెజ్కేలు 27:6). ఈ పట్టణం ఎంతో కట్టు దిట్టంగా భద్రపర్చబడింది అనగానే ప్రజలు ఎంతో సంతోషించటం చాల తప్పుగా అర్థం చేసుకోబడింది. తర్షీషు స్పేయిన్ తీరానికి పశ్చిమంగా ఉన్నది. ఎంతో పెద్ద పెద్ద ఓడలు ఎంతో సదూరంగా ప్రయాణం చేయడానికి అక్కడనుండే సంసిద్ధంగా ఉన్నాయి (యోనా 1:3 చూడు).

17వ వచనం 11వ వచనానికి సమానంగా ఉన్నది. దేవుని యొక్క ఉగ్రత తన కంటే ముందుగా మహిమపర్చేవారిపై కుమ్మరించబడుతుంది. "… విగ్రహాలు పూర్తిగా నాశనం అవుతాయి" (18 వచనం). (*'Elilim*) "పనికిమాలిన దేవుళ్ళకు," లేదా "విగ్రహాలకు" సూచనగా ఉన్నది. ఈ పదము పాత నిబంధనలో 17 సార్లు వాడబడింది. వీటిలో పది మాటలు యెషయా యొక్క ప్రవచనాల్లో చూస్తాము (యెషయా 2:8; 18, 20 [రెండు పర్యాయములు]; 10:10, 11; 19:1, 3; 31:7 [రెండు పర్యాయములు]). Young అనే అతను వ్రాస్తూ ఈ విగ్రహాలు గురించి చివరిగా చెప్పడం ఎందుకంటే అవి యితర విధానాలయిన చెడుకు కారకులైయున్నందున.[14] కీర్తనకారుడు ఈ విధంగా అంటున్నాడు, "వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచువారందరును వాటితో సమానులగుదురు" (కీర్తన 135:18).

దేవుని తీర్పు మనిషి మీదికి దిగివచ్చినప్పుడు వారిని "భయకంపితులను" చేస్తుంది (19 వచనం). ఆ సమయములో పరుగెత్తి వెళ్ళి "గుహల్లో, కొండ సందుల్లో, భూమి

సొరంగాల్లో" దాక్కోడం అనేది వృధా ప్రయాసం. వెండి, బంగారపు విగ్రహాలు గతంలో ఎంతో ఘనంగా ఆరాధించబడ్డాయి. ఈ రోజున పనికి మాలినవిగా దిబ్బలో పడేయబడ్డాయి. దేవుని యొక్క తీర్పు దిగివచ్చినప్పుడు ప్రజలు వారు కొనసాగించిన విగ్రహారాధన ఎంతో వృధా అని వారు ఎక్కడ దాగినా అది వృధా ప్రయాసమని బాగా గ్రహించారు "యెహోవా భూమిని గజగజ వణికింప లేచునప్పుడు" (21 వచనం).[15]

"మనిషి గురించి హెచ్చించడం ఆపివేయుము" (22 వచనం) అది ఈ అధ్యాయానికి సరైన ముగింపుగా ఉంటు 3వ అధ్యాయంలో దేవుని ప్రజల యొక్క నాయకులపై కూడ తీర్పు దిగివస్తుందని స్పష్టంచేస్తూ ప్రారంభం అవుతుంది. Oswalt ఈ విధంగా అంటున్నాడు, "విగ్రహారాధన అనేది ఒక కారణం కాదు కాని దాని ఫలితమే దానికొక కారణం. మనిషిని హెచ్చించడం విగ్రహారాధనగా చేసినట్లుగా తయారైయుంది. మానవ నైజం ఎలా వుందంటే వారే కేంద్రంగా ఉద్దేశాలకనుగుణంగానే అన్ని మాటలు వివరించాలని అనుకోవడమే పెద్ద సమస్యకు కారణం అవుతుంది."[16]

**సాంఘీక మరియు రాజకీయ అలజడి (3:1–4:1)**

ప్రవక్తలు అప్పటి సాంఘిక రాజకీయ పరిస్థితులు క్రీ.పూ. 586లో యూదా, యెరూషలేములో పూర్తిగా పతన స్థాయిలో వున్నాయని వివరించారు. దానికి కారణం ప్రజలు దేవునియందు విశ్వాసం ఉంచక మనిషియందే విశ్వాసం ఉంచారన్న కారణంగా జరిగింది (2:22) అష్షూరియులు, బబులోనీయులు దేవుని యొక్క ప్రజలపై ఆయన శిక్షణ దండానికి గుర్తుగావున్నారు.[17] యెషయా నాయకుల యొక్క పతనాన్ని గురించి వ్రాస్తూ వారు రాజకీయంగాను మాజీకంగాను ఓడిపోయారని దేశాన్ని గురించి శ్రద్ధ తీసుకోవడంలో విఫలులు అయినారు అని తెలియజేస్తుంది.

దేవుడు అస్థిరులైన, అవినీతిపరులైన నాయకులను శిక్షిస్తాడు:

ఆలకించుడి
ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
పోషణమును పోషణాధారమును
అన్నోదకముల ఆధారమంతయు పోషణమంతయు
శూరులను యోధులను న్యాయాధిపతులను ప్రవక్తలను
సోదెకాండ్రను పెద్దలను పంచాదశాధిపతులను
ఘనత వహించినవారిని మంత్రులను శిల్పశాస్త్రములను ఎరిగినవారిని మాంత్రికులను
యెరూషలేములోనుండియు యూదా దేశములో నుండియు తీసివేయును
బాలకులను వారికి అధిపతులనుగా నియమించెదను
వారు బాలచేష్టలుచేసి జనులను ఏలెదరు.
ప్రజలలో ఒకడిట్లును మరియొకడట్లును ప్రతివాడు తన పొరుగువానిని ఒత్తుడు చేయును.
పెద్దవానిపైని బాలుడును ఘనునిపైని నీచుడును
గర్వించి తిరస్కారముగా నడుచును.
ఒకడు తన తండ్రియింట తన సహోదరుని పట్టుకొని – నీకు వస్త్రము కలదు నీవు మామీద
అధిపతివై యుందువు
ఈ పాడుస్థలము నీ వశముండనిమ్మనును
అతడు ఆ దినమున కేకవేసి – నేను సంరక్షణ కర్తనుగా ఉండనొల్లను

నాయింట ఆహారమేమియు లేదు వస్త్రమేమియు లేదు
నన్ను జనాధిపతిగా నియమింపరాదనును.
యెరూషలేము పాడైపోయెను యూదా నాశన మాయెను
యెహోవా మహిమగల దృష్టికి తిరుగుబాటు చేయు నంతగా
వారి మాటలును క్రియలును ఆయనకు ప్రతికూలముగా ఉన్నవి.
వారి ముఖలక్షణమే వారి మీద సాక్ష్యమిచ్చును.
తమ పాపమును మరుగుచేయక సొదొమవారివలె దాని బయలుపరచుదురు.
తమకు తామే వారు కీడుచేసికొని యున్నారు వారికి శ్రమ
– మీకు మేలు కలుగునని నీతిమంతులతో చెప్పుము
వారు తమ క్రియల ఫలము అనుభవింతురు.
దుష్టులకు శ్రమ, వారి క్రియల ఫలము వారికి కలుగును.
నా ప్రజల విషయమై నేనేమందును?
బాలురు వారిని బాధపెట్టుచున్నారు స్త్రీలు వారిని ఏలుచున్నారు.
నా ప్రజలారా, మీ నాయకులు త్రోవను తప్పించువారు.

ఇక్కడ “కొరకు” అనే సముచ్ఛయము (*ki*) “యిక్కడ జరిగే చర్చనీయాంశమంతటిని 2:6–22లోని దాంతో కలుపుతుంది, ఒక మాటలో చెప్పాలంటే మానవతను హెచ్చించడానికి దేవుని స్పందన ఎలావుంది అనడానికి నిదర్శనం.”[18] “చూడుడి” (*hinneh;* 1వ వచనం) అన్నది “ప్రవక్త మాటలు యిక్కడ భయోత్పావాన్ని కలిగిస్తున్నాయనడానికి సూచనగా ఉన్నది.”[19] “సైన్యములకధిపతియగు ప్రభువు” అనేది దేవుని యొక్క అధికారము, శక్తికి మరియు ఇశ్రాయేలు ప్రజలతో ఆయన చేసిన నిబంధన వెనుక వారితో ఆయనకున్న విభిన్నమైన వారితో ఆయనకున్న బాంధవ్యాన్ని వ్యక్తం చేస్తుంది ప్రభువు అనగా (*Adon'ay*) మరియు దేవుడంటే (*YHWH*) దీని ముక్తఖంఠంగా “సైన్యములకు అధిపతి” అన్న మాట చెప్పబడింది. అనగా అన్నింటిని పరిపాలించువాడు అని ఆయన సమకూర్చుట “భద్రపర్చుట” యివి అటు పుంలింగం స్త్రీ లింగ భావాల చేరికగా ఒకటిగా తెలియజేయబడింది. అది హెబ్రీభాషాంతరీకరణను బట్టి అంతటిని సమీకరించి ఈ మాట చెప్పబడింది.

2 మరియు 3 వచనాలను గమనించి చూచినట్లయితే పట్టణంనుండి త్వరలో వెలివేయబడుచున్న పదకొండుమంది పరిపాలకుల జాబితా తెల్పబడింది. తొమ్మిదిమంది అసలైన రాజులు (“పరాక్రమశాలి,” “యుద్ధవీరుడు,” “న్యాయాధిపతి,” “ప్రవక్త,” “పెద్ద” ఏబదిమందిమీద సైన్యాధిపతి “గౌరవనీయుడైన వ్యక్తి,” “ఆలోచనకర్త,” మరియు “ప్రవీణుడైన శిల్పి చిత్రకారుడు”) మరియు ఆ రెండ్లు పేర్లు మాత్రం కావు. “దైవికవ్యక్తి” మరియు “అతిమనోరంజితుడు” దేశానికి స్థిరత రక్షణ సమకూర్చినవారితో మొదలుకొని, దేశవ్యాప్తిగాను స్థానికంగాను సేవలందించి సమాజాన్ని స్థిరపరచి గట్టిపునాదిపై నిలిపిన వారి జాబితాను యెషయా నివేదిస్తున్నాడు. ఎలాంటి అధికారపరమైన పరిస్థితి కూడ తుడిచిపెట్ట బడుతుంది.

4 వచనం నుండి 7 వచనం వరకు సరైన నాయకత్వం లేకపోవడం వల్ల సంభవించిన అధ్వానమైన పరిస్థితిని గూర్చి వివరించబడింది. ప్రజలకు కావలసిన నాయకులకు ఎంతో జ్ఞానవివేకములు కలిగి ఎంతో అనుభవముగల వాడై యుండవలెను.“బాలలు” బాలచేష్టలు చేయుపిల్లలు ఏ మనిషి ప్రజలపై ప్రభుత్వము చేయనర్హులు కాదు. ఒక వ్యక్తికి

వస్త్రమున్నంతమాత్రాన అతడు లేక వారు ప్రజలపై అధికారం చెలాయించేనాయకులుగా వుండడానికి అర్హులుకారు. ప్రజలు దేవునిపై తిరుగుబాటు చేసినందువల్ల సంభవించిన విపత్కరపరిస్థితులను చూస్తున్నాము. Edward J. Young గారు "ఎంతో తెలివైన మాట అన్నారు. ఒక తరములో పెద్దలపట్ల గౌరవమర్యాదలు శూన్యమైనప్పుడు అవినీతి అరాచకం ప్రబలుతుంది. యువకులు మరీ విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ పెద్ద చిన్న అన్న మర్యాదలు కూడ మర్చిపోయి మెలుగుచున్నారు. పెద్దలకు గౌరవం చూపడం దేవునికి భయపడడం అనే ధర్మశాస్త్రంలో చెప్పబడింది."[20]

8 వచనం నుండి 12 వచనంలో అసలు ఈ సమస్యకు కారణమేంటో యెషయా పునరభ్యాసం చేసిచెబుతున్నాడు. అది బహుఘోరమైన పాపము మరియు తిరుగుబాటు తనం. "సొదొమ పట్టణంలో" జరిగిన పాపంలాంటి పాపం చేయడానికి ప్రజలు పూనుకున్నారు. "సొదొమ" అన్న పేరు భయంకరమైన హీనాతిహీనమైన పాపానికి పర్యాతుపు నామముగా లేక మారుపేరు అని చెప్పవచ్చు (ఆదికాండము 19:1–25 చూడు). ఆ దేశం యొక్క భయంకరమైన పరిస్థితిని యెషయా వివరించాడు. దుష్టుల పైకి దేవుని ఉగ్రత తప్పక వస్తుంది. వాళ్ళు ఏం కోరుకున్నారో అదివారి తలలపైకి దిగివస్తుంది.

దీనికి మారుగా నీతిమంతులకు నిరీక్షణ నిలిచియుంటుంది "మీకు మేలు కలుగునని నీతిమంతులతో చెప్పుము వారు తమ క్రియల ఫలము అనుభవింతురు" (10 వచనం). నీతిమంతులపై (*tsaddiq*) దేవుని నియమావళి ఎలావుంటుందో అన్న సత్యాన్ని మొట్టమొదటిగా యెషయా మనకు పరిచయం చేస్తున్నాడు. "నీతిమంతం" అనే మాటను నార్మిన్‌స్నేయిత్ వివరాణాత్మకంగా తెల్పుతూ అది పాత నిబంధనలో ఒక ప్రత్యేక భావంగల పదంగా వివరించాడు.[21]

"నా ప్రజలు" (12 వచనం) అనేది ఎంతో వేదన భరితమైన కేక. యెరూషలేము మరియు యూదా కోసం ప్రవక్త ఎంతో హృదయవేదన అనుభవించాడు. ఈ విధమైన అతని ప్రస్తావన చూచినట్లయితే అతడు తన స్వంత దేశం కోసం ఎంత పరితపించి పోతున్నాడో కన్పిస్తుంది.

"ఎవరైతే మిమ్ముల్ని నడిపిస్తున్నారో వారే మిమ్మును తప్పుడు త్రోవపట్టిస్తారు" అంటూ కొనసాగుచున్నాడు "నడిపించుట" అనే మాటకు హెబ్రీపదం యొక్క అర్థం "సరిచేయటం" లేదా "చక్కగా ముందుకు వెళ్ళుట" అని అర్థం.[22] ఈ మాట ఎగతాళిగాను చెప్పబడింది ఎందుకంటే ఈ మార్గదర్శకులు దేవుని ప్రజలను దారి మళ్ళిస్తున్నారు (*math'im* ఇది శబ్దార్థ ప్రకారం "మానసికంగాను నైతికంగాను దారి మళ్ళించడం అని అర్థం"[23]).

> వారు నా త్రోవల జాడను చెరిపివేయుదురు. యెహోవా వాదించుటకు నిలువబడి యున్నాడు జనములను విమర్శించుటకు లేచియున్నాడు యెహోవా తన జనుల పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చుచున్నాడు. మీరే ద్రాక్షలతోటను తినివేసితిరి మీరు దోచుకొనిన దరిద్రుల సొమ్ము మీ యిండ్లలోనే యున్నది నా ప్రజలను నలుగగొట్టి మీరేమి చేయుదురు? బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు? అని ప్రభువును సైన్యముల కధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

ఇక్కడ "తృప్తి" (*rib*) అనే క్రియాపదానికి అర్థం ఒక "తప్పు చట్టబద్ధంగా విచారణ చేయడానికి"[24] అనగా యూదా నాయకుల పక్షంగా దేవుడు తీర్పు తీర్చుడానికి సంసిద్ధుడైనాడు.

వారి మీద మోపబడిన నేరమేమనగా బీదలైన వారి పట్ల వారి వైఖరి బాగుగా లేదనియే దేవుడు చూపిన బాధ్యతనే నాయకులు కూడ బీదలపట్ల చూపించాలని ఉద్దేశించబడినది (యెషయా 10:1, 2; 11:4; 58:7). కాని వారు ఆ విషయంలో విఫలులైనారు ఇశ్రాయేలు ఉత్తర ప్రాంతంలో కూడ ఈ నేరాన్నే ఆమోసు మోపుతున్నాడు (4:1; 5:11, 12).

దుష్టులైన నాయకులను తీర్పు తీర్చడమే గాక, యూదాలోని స్త్రీలకు తీర్పు తీర్చుచున్నాడు దేవుడు ఎందుకంటే వారు అసలైన విలువలను ప్రక్కకుపెట్టి వేశారు కాబట్టి.

> మరియు యెహోవా సెలవిచ్చినదేదనగా – సీయోను కుమార్తెలు గర్విష్ఠురాండ్రై మెడచాచి నడచుచు ఓర చూపులు చూచుచు, కులుకుతో నచుడుడు తమ కాళ్లగజ్జలను మ్రోగించుచున్నారు;
> కాబట్టి ప్రభువు సీయోను కుమార్తెల నడినెత్తి బోడిచేయును
> యెహోవా వారి మానమును బయలుపరచును.
>
> ఆ దినమున యెహోవా గల్లుగల్లుమను వారి పాదభూషణములను సూర్యబింబ భూషణములను చంద్రవంకలను భూషణములను కర్ణభూషణములను కడియములను నాణెమైన ముసుకులను కుల్లాయీలను కాళ్ల గొలుసులను ఒడ్డాణములను పరిమళ ద్రవ్యపు బరిణెలను రక్షరేకులను ఉంగరములను ముక్కు కమ్మలను ఉత్సవ వస్త్రములను ఉత్తరీయములను పైటలను సంచులను చేతి అద్దములను సన్నపునారతో చేసిన ముసుకులను పాగాలను శాలువులను తీసివేయును.
>
> అప్పుడు పరిమళ ద్రవ్యమునకు ప్రతిగా మురుగుడును నడికట్టుకు ప్రతిగా త్రాడును అల్లిన జడకు ప్రతిగా బోడితలయు ప్రశస్తమైన పై వస్త్రమునకు ప్రతిగా గోనెపట్టయు అందమునకు ప్రతిగా వాతయును ఉండును.
> ఖడ్గముచేత మనుష్యులు కూలుదురు యుద్ధమున నీ బలాఢ్యులు పడుదురు
> పట్టణపు గుమ్మములు బాధపడి దు:ఖించును ఆమె ఏమియు లేనిదై నేల కూర్చుండును.
>
> ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టుకొని – మేము మా అన్నమే తిందుము మా వస్త్రములే కట్టుకొందుము, నీ పేరుమాత్రము మాకు పెట్టి మా నింద తీసివేయుమని చెప్పుదురు.

కొందరేమంటారంటే “మనిషి వేసుకొనే వస్త్రాలు అతనికేం విలువనియ్యవు” లేదా యీ విషయంలో స్త్రీలైన అంతే సుమా! ఇక్కడ యూదాలో ఎంత విలాసవంతమైన జీవితవిధానం అవలంభిస్తున్న సంపన్న కుటుంబీకులైన స్త్రీలను వుద్దేశించి ప్రవక్త మాట్లాడుచున్నాడు. వారి దృష్టి అంతా బాహ్యవేషధారణపైనే వస్త్రాలు ధరించడం వారి సొగసులతో యితరులను లొంగదీసుకోవడం. వాళ్ళకున్న స్వార్థపరత్వాన్ని యెషయా మనకు చిత్రీకరించి చూపిస్తున్నాడు స్త్రీలలో దయా కరుణా స్వభావాలు అంతరించిపోగా వారు జీవితములో విలువలు కోల్పోతువుంటే దేశంలో విపత్కరపరిణామాలు చోటుచేసుకున్నాయి.

ఒక మూలార్థమైనపదం 24 వచనంలో దాన్ని గ్రీకులో *tachatl* అంటారు అనగా అర్థం “దానికి బదులు” అని మనుష్యులకున్న క్షణికమైన పేరుప్రతిష్టలు, వారు చెరలోనికి పోవడం వల్ల ఎలా మంటగలిసి పోయాయో అన్న విషయం యెషయా ఒక్కొక్కటి త్వరత్వరగా వివరిస్తున్నాడు: (1) వారి పరిమళద్రవ్యమునకు ప్రతిగా మురుగుడును; (2) నడికట్టుకు ప్రతిగా తాడును; (3) అల్లిన జడకు ప్రతిగా బోడితలయు; (4) ప్రశస్తమైన పైవస్త్రమునకు

ప్రతిగా గోనెపట్టయు; (5) అందమునకు ప్రతిగా వాతయును వుండును. చూశారా వారి ప్రస్తుతపు నటనకు మరియు రాబోవు నిజరూపానికి ఎంత కొండంత వ్యత్యాసమున్నదో సుమా!

3:25 నుండి 4:1 పట్టణం యొక్క ఓడిపోయిన స్థితిని యెషయా అభివర్ణించాడు. బలశాలులైన గొప్పవారు పడిపోయారు పట్టణం నాశనానికి సిద్ధంగా వున్నది. అందుచేత 4:1 వచనం ప్రకారం యుద్ధానంతరం కొద్దిమంది పురుషులే మిగిలి యుండడం గమనార్హం ఎందుచేతనంటే కొంతమంది స్త్రీలు సమాజంలో వారికి చట్టం ప్రకారంగా వుండవలసిన అర్హత సంపాదించుకోవడం కోసం ఒక పురుషునితో ఎంతో యిష్టంగా అనే సిగ్గుకరమైన పరిస్థితులకు దిగజారినారు కాబట్టి (4:1).

### విమోచింపబడిన యెరూషలేము (4:2–6)

ఈ విభాగం ఎలా ప్రారంభమైందో అలాగే ముగుస్తుంది: అది నిరీక్షణకు సంబంధించిన దేవోక్తి ద్వారా (వచనాలు 2–6; 2:2–4 చూడు) అది ప్రారంభమైనద్తై అంతమైపోతుంది, అందువల్ల మెస్సియాకు సంబంధించిన ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయాన్ని ఇంగ్లీష్ భాషలోని ప్రచురణలు NIV మరియు NASBలు ఇది 4:2–6 భాగంలోని మెస్సీయాను గురించే తప్పక చెబుతుందని యిక్కడ "కొమ్మ" NRSV అన్న మాట కూడ వ్యక్తం చేయ బడిందని చెబుతున్నారు.

ఇది మెస్సీయాకు సంబంధించిన వివరణకు సరైన వాక్య భాగం కానే కాదని చెప్పేవాళ్ళలో Willis గారు ఒకడు తరువాత అతడు మెస్సీయాకు సంబంధించిన చర్చావాదనలను ఒక జాబితాగా తయారు చేసి వారిని వేదిస్తున్నాడు.[25] "మెస్సీయాకు సంబంధించిన వాదనలన్ని వీగిపోయెటంత డొల్లలు"[26] అని ముగింపు చేస్తున్నాడు. Briley అనే అతడు "యెషయా 4:2–6 వాక్యభాగాన్ని గురించి క్రొత్త నిబంధన ఎక్కడ చెప్పడం లేదంటూ అంతమాత్రాన అది మెస్సీయాకు సంబంధించినది కాదని కొట్టిపారవేయ కూడదు అంటున్నాడు."[27]

యెషయా 4:2–6 వాక్య భాగం గురించి మనకు తెలిసింది ఎంత వాస్తవమైనది. ప్రభువు ఇశ్రాయేలీయులను విమోచిస్తానని వాగ్దానం చేశాడు. ఆయన తన ప్రజల్ని శుద్దీకరిస్తాడు, పునరుద్దరిస్తాడు కాపుదల చేస్తాడు. త్వరలో రాబోవుచున్న అష్షూరు వారి ఒత్తిడి క్లిష్టపరిస్థితులనుండి దేవుడు తన ప్రజలను తప్పక సంరక్షిస్తాడనడానికి అదే మెస్సీయా ఆత్మీయ రాజ్యమనడానికి సూచనయై యున్నది.

> ఆ దినమున యెహోవా చిగురు మహిమయు భూషణమునగును. ఇశ్రాయేలులో తప్పించుకొనినవారికి భూమిపంట అతిశయాస్పదముగాను శుభలక్షణము గాను ఉండును. సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడినవానికి అనగా జీవముపొందుట కై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు. తీర్పుతీర్చు ఆత్మవలనను దహించు ఆత్మవలనను ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషమును కడిగివేయునప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్యనుండి తీసివేసి దాని శుద్ధిచేయునప్పుడు సీయోనుకొండలోని ప్రతి నివాస్థలముమీదను దాని ఉత్సవ సంఘములమీదను పగలు మేఘధూమములను రాత్రి అగ్ని జ్వాలా ప్రకాశమును యెహోవా కలుగజేయును. మహిమ అంతటిమీద వితానముండును పగలు ఎండకు నీడగాను గాలివానకు ఆశ్రయముగాను చాటుగాను పర్ణశాల యొకటి యుండును.

"యెహోవా చిగురు" (2ఎ వచనం) అనునది "భవిష్యత్ నాయకుని" అంటే దావీదు వంశావళి వృక్షం నుండి "మొలకెత్తుతుంది"[28] ఇక్కడ "చిగురు" అనే దానికి "మొలకెత్తుట లేక ఎదుగుట" అని అర్థము.[29] J. Alec Motyer అనునతడు "చిగురు" (*Tsemah*) అనుమాటను వాడడంలో అది మెస్సీయా యొక్క ఘనతను మరియు ఆయన ఒక రాజుగాను, యాజకునిగాను తన విధి నిర్వహణను నెరవేర్చుచున్నాడు అని వివరణకొరకు వాడబడినది అంటున్నాడు (యిర్మీయా 23:5; 33:15; జెకర్యా 3:8; 6:12).[30] Willis గారు ఈ "చిగురు" అనే పదాన్ని వాడడంలోని అంతర్భాగమేమనగా అష్షూరీయుడైన సన్హెరీబు యొక్క దండయాత్ర తదనంతరం భూమి తిరిగి ఫలభరితం కావడం గురించినదై యున్నది.[31] "భూమి యొక్క ఫలము" అనే మాట వెనుక ఎంతో ఆత్మీయ భావం దాగియున్నది అది మెస్సీయాకు అనుబంధమైన సత్యం స్థిరపరచబడి అంగీకరించబడినది.[32]

"ఇశ్రాయేలులో శేషము" అనే పదజాలం పశ్చాత్తాపం పొంది దేవునివైపు తిరిగే శేషజనులను గురించి తెల్పుచున్నది. ఇదే పదం క్రీ.పూ. 8వ శతాబ్దంలో అనే అన్య సైన్యాలు ఇశ్రాయేలును ముట్టడించినప్పుడు భయకంపింతులైన వారు దేవుని సహాయం వల్ల విడుదలపొందిన సందర్భానికి సరిగ్గా తగినదిగా వున్నది (యెషయా 36 మరియు 37 అధ్యాయాలు చూడు).

"సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడినవానికి" (3 వచనం) అనగా జీవముపొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.[33] అంతేగాక యెషయా గ్రంథంలోని ప్రధానమైన అంశమైన నమ్మకమైన శేషజనానికి నిదర్శనంగా వున్నది. "జీవముపొందుటకై దాఖలైన" వారి గురించిన అనునటువంటి భావం బైబిలంతటిలో ప్రస్ఫుటమవుతుంది. ఆ దినాల్లో కొన్ని పురాతన పట్టణాలు వాటివాటి పురజనులను గావించి ఒక జాబితా తయారు చేసివుంచేవారు. అదేరీతిగా ప్రభువుకు తన వారెవరో బాగా తెలుసు.[34]

"జీవ గ్రంథములో" (3 వచనం) వ్రాయబడుట అనునది ప్రభువు పుస్తకములో బైబులంతట కనిపించే భావమిది.[35] పురాతన పట్టణాలలో దేశపౌరుల గ్రంథం నిర్వహించబడుతున్నట్లే, తనవారెవరో ప్రభువునకు తెలుసు.

యెరూషలేము యొక్క పాపము ప్రక్షాళనము చేయబడినప్పుడు, ప్రభువు తన ప్రజల క్షేమార్థమైన చాటుగా ఒక పర్ణశాల ఏర్పాటు చేయును. (4, 5 వచనాలు) ఇక్కడ "కలుగజేయును" (*bara'*) అనే మాటను యెషయా దేవుని యొక్క కార్యాలను గురించి చెప్పడానికి ఎంతో ఘనంగా వాడుచున్నాడు. దేవుని కార్యాచరణను చాటడానికి బైబిలు అంతటిలో ఈ మాట ప్రత్యేకంగా వాడబడినది. ఈ మాట పాతనిబంధన గ్రంథంలో 40 సార్ల కంటే ఎక్కువగా వాడబడినది. ముఖ్యముగా అన్ని గ్రంథాల్లో కంటే యెషయా గ్రంథంలో తరచుగా వాడబడింది. Motyer గారు యిలా వ్రాస్తున్నాడు "*కలుగజేయుట* అనే పదం పాతనిబంధనలో కేవలం దేవుని క్రియలను గూర్చియు వాటి ఔన్నత్యాన్ని గూర్చియు నూతనత్వాన్ని గూర్చియు అలా నిర్వహించడానికి దైవిక ప్రతినిధి మాత్రమే అవసరమని అంటున్నాడు."[36] ఏ మానవునికి సాధ్యం కానిదాన్ని దేవుడు ఇశ్రాయేలీయుల పట్ల చేస్తాడని; ఆయనొక్కడు మాత్రమే రక్షణ క్షేమాభివృద్ధి కలుగ జేయువాడు.

"వారు పగలు రాత్రియు ప్రయాణము చేయునట్లుగా" యెహోవా త్రోవలో వారిని నడి

పించుటకై పగటివేళ మేఘస్తంభములోను, వారికి వెలుగిచ్చుటకు రాత్రివేళ అగ్నిస్తంభములోను, ఉండి వారికి ముందుగా నడుచుచు వచ్చెను. ఆయన పగటివేళ మేఘస్తంభనైనను రాత్రివేళ అగ్నిస్తంభమునైనను ప్రజలయెదుటనుండి తొలిగింపలేదు (నిర్గమకాండము 13:21, 22). "పర్ణశాల," "నీడ," "చాటు," "ఆశ్రయం," "క్షేమము" (5, 6 వచనాలు). అనుపదాలు దేవుడు వారిపట్ల చూపుచున్న శ్రద్ధ అది ఆయన నిత్యం కొనసాగిస్తాడు అనడానికి సూచనగా వున్నాయి.

ఇక్కడ మూడు అద్భుతమైన సత్యాలను 2 నుండి 6 వచనాల్లో బోధించబడినవి. (1) మహిమయు, భూషణమునగు చిగురు భూమిపై ఫలాలు ఫలించును, అంతేగాక ఆ దేశము యావత్తు మెస్సీయా ద్వారా ఆశీర్వదింపబడును. (2) ఆ చిగురు సమస్త కల్మషమును కడిగి వేస్తుంది యెరూషలేముకు తగిలిన రక్తమును దాని మధ్య నుండి తీసివేసి దానిని శుద్ధి చేయును. యెరూషలేము యొక్క పాపములను ప్రభువు తన తీర్పు ద్వారా తుడిచివేస్తాడు. (3) వీరిని కాపాడు నిమిత్తమై కాపాడు ఒక పర్ణశాలను గాని, ఆశ్రయాన్ని గాని ప్రభువు వారి కోసం సృష్టిస్తాడు. నిర్గమకాండములోని చారిత్రాత్మక ఉదాహరణలను ఉపయోగిస్తుంది. మిగతా శేష ప్రజలు ఆ యొక్క చిగురు ద్వారా అనగా మెస్సీయా ద్వారా ఆశీర్వదించబడతారు.

---

సూచనలు

[1]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* the New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 112-14; Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 94. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 53. [3]"ఆదర్శవంతమైన," "నిజమైన," మరియు "విమోచింపబడిన" యెరూషలేము గూర్చిన వివరణను Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 45లో వివరించబడింది. "మూడు యెరూషలేములు" అనే పద ప్రయోగం George Adam Smithచే మొదటిగా ఉపయోగించబడింది. George Adam Smith, *The Book of Isaiah,* vol. 1, rev. ed. (London: Hodder and Stoughton, 1927), 24. [4]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 52; Young, 98-99; Oswalt, 116-117; Paul T. Butler, *Isaiah*, vol. 1, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 88; Jim McGuiggan, *The Book of Isaiah,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1985), 67-70; Hailey, 46; Charles Augustus Briggs, *Messianic Prophecy: The Prediction of the Fulfillment of Redemption Through the Messiah* (New York: Charles Scribner's Sons, 1891), 193. [5]John T. Willis, *Isaiah*, The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: A.C.U. Press, 1980), 97. Willis యొక్క ముగింపును అర్థం చేసుకొనుటకు అతని వ్యాఖ్యానములోని 90వ పేజీనుండి 101 పేజీవరకు చదువవలెను. [6]Ibid., 100. [7]Ibid., 99. [8]Briley, 52. [9]Ibid. [10]Young, 99.

[11]Butler, 88. [12]యిర్మీయా 16:18; యెహెజ్కేలు 5:11; 8:10; 16:36, 37; హోషేయ 13:2; హబక్కూకు 2:18–20 చూడు. [13]Oswalt, 126. [14]Young, 129-30. [15]2:10 పై ఉన్న వివరణను చూడుము. ఆరాధన మరియు తీర్పులో దేవుని అద్వితీయతను నొక్కి చెప్పుటకు ఈ అధ్యాయములో ఈ వాక్యాన్ని మూడు సార్లు ఉపయోగించడం జరిగింది. [16]Oswalt, 128. [17]అష్షూరియా మరియు బబులోను గూర్చిన వివరణను పరిచయములో చూడు. [18]Oswalt, 131. [19]Ibid., 132. [20]Young, 144.

[21]Norman H. Snaith, *The Distinctive Ideas of the Old Testament* (New York: Schocken Books, 1964), 51-78. [22]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English*

*Lexicon of the Old Testament* (London: Oxford, Clarendon Press, 1972), 80. [23]Ibid., 1073. [24]Ibid., 936. [25]Willis, 123-27. [26]Ibid., 125. [27]Briley, 76. (క్రొత్త నిబంధనలో పాత నిబంధన నెరవేర్పు స్వభావమును గూర్చి ప్రత్యేకమైన అధ్యయనములో Briley, 111-22లో యివ్వబడింది.) [28]Brown, Driver, and Briggs, 855. [29]Ibid. [30]Mot yer, 65.

[31]Willis, 98, 127. [32]Hailey, 60, "ఆత్మ ఫలము అని వ్యాఖ్యానము చేయుటకంటె మరొక రూపములో వ్యాఖ్యానించుట సందర్భానికి అనుగుణంగా ఉన్నట్లు కనిపించదు" అని Hailey అన్నాడు. [33]10:20–22; 11:11, 12; 37:30–35. 49:22, 23లోని వాగ్దానం ఈ శేషించినవారిని గూర్చి సూచిస్తుంది. [34]Snaith, 29-30. [35]యిలాంటి గ్రంథమును గూర్చిన ప్రస్తావన కీర్తనలు 69:28; దానియేలు 12:1; మలాకీ 3:16; లూకా 10:20; ఫిలిప్పీయులకు 4:3లో కనిపిస్తుంది. [36]Motyer, 66.

# వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

## ❖❖❖ ప్రభువు పర్వతము ❖❖❖
## (2:2–4)[1]

2:2–4లో యెరూషలేము యొక్క భవిష్యత్‌ను గూర్చి యెషయా ప్రవక్త చిత్రీకరించుచున్నాడు. ప్రభువు యొక్క మహిమాన్వితమైన గృహము ఎంతో అందంగా సుందరముగా ఆత్మీయ సౌరభంతో వెలుగుమయంగా విరజల్లుతున్నది.

ఈ వాక్యభాగం సంఘమునకు సంబంధించినదిగా యెషయా వ్రాయలేదు అన్న వాదనవున్నది, కాని బబులోను పట్టబడిన అనంతరం యెరూషలేము తిరిగి కట్ట బడబోవుచున్నదని భవిష్యత్ ప్రవచనం చెప్తుంది. ఈ ప్రవచనానికి ద్వంద్వార్థము వున్నదనడానికి ఆస్కారమున్నది, మొదటిదేమనగా ఆ దినమున చెర – అనంతరం యెరూషలేము – తిరిగి పునర్నిమించబడుతుందని – మరియు రెండవదిగా – పెంతెకోస్తు దినాన సంఘం పునరుద్దరించబడుతుందని భావం.

"అంత్యదినములలో" అనే పదజాలం ఎలాంటి భావంతో అగుపిస్తుందంటే క్రైస్తవయుగ ఆరంభములో సంభవించే పరిస్థితుల గురించి ప్రవచనాత్మకంగా చెప్పబడిన మాటలను సూచిస్తుందని ఈ ప్రవచనమే గనుక నిజమైనట్టయితే భవిష్యత్ తరాలవారు ఆ సంఘారంభమునుండి యెరూషలేములో ఎలాంటి సంభవాలు చోటుచేసుకుంటున్నాయో వెనుదిరిగి చూడడం.

యేసు పునరుత్థానుడైన తరువాత పెంతెకోస్తు దినమున పేతురు ఈ "అంత్యదినములలో" అన్న దానిని వివరించాడు పరిశుద్ధాత్మాభిషేకము అప్పుడు క్రైస్తవయుగారంభము ప్రభువు యొక్క రాజ్య ప్రారంభము అవుతుంది (అపొస్తలుల కార్యములు 2:14–21). ఇహలోక సంబంధమైన భౌతిక యెరూషలేము, జెరుబ్బాబేలు, ఎజ్రా, నెహెమ్యాల కాలములో పునరుద్దరించబడి తిరిగికట్టబడుతుంది అనేదానికి "ఈ అంత్యదినములు" అన్న పదం వాడబడలేదు మరియు బైబిల్లో ఏ విభాగంలో కూడ దీనిని వ్యక్తం చేయలేదు.

యెషయాలో ఈ వాక్యభాగాన్ని (అనగా మీకాలోని 4:1–3కు సమాంతరముగా) ప్రవక్తయొక్క పౌరదర్శక కాటకంగా వాడుకుంటూ సంఘ ఔన్నత్యం కీర్తిని చూడడానికి వాడుకున్నట్ట యితే ఎంతో సబబుగా వుంటుంది. ఈ ప్రవచనములో ప్రస్తావించబడిన

ప్రతి వివరణను క్రొత్తనిబంధనలో బయలుపర్చడం తప్పనిసరిగా జరిగిందని సరిపోల్చి చూడగలం.

సంఘం యొక్క సౌందర్యాన్ని యెషయా ఎలా అభివర్ణించినాడు?

*మొదటిగా అతడు సంఘంయొక్క పలుకబడిని ప్రత్యేకతను సూచించాడు.* అతడిలా వ్రాశాడు "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిరపర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటే ఎత్తుగా ఎత్తబడును ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు" (2 వచనం). ఇంకో విధంగా చెప్పాలంటే భూమిమీద ప్రజలందరు సంఘం యొక్క సౌందర్యాన్ని చూచి ఆకర్షింపబడతారు.

సంఘం దేవుని గృహముగా వున్నదని అలంకార ప్రాయంగా అభివర్ణించబడింది. అది యెరూషలేము కొండపై నిర్మించబడియున్నది. ఆగృహం దేదీవ్యమానంగా ప్రతిరాజ్యం లేక దేశం యొక్క మెప్పును పొందుకుంటుంది. ప్రజలు దానికి ఎక్కి వెళతారు. ఆ కొండ దాని యొక్క విశిష్ఠతను బట్టి ఔనత్యాన్ని బట్టి లోకంలోని అన్ని కొండల కంటే అత్యధికముగా హెచ్చించబడినది.

*రెండవదిగా. సంఘం దాని బోధనా విధానాన్ని బట్టి దానిలో వున్న ఆకర్షణీయతను యెషయా ఎత్తి చూపుతున్నాడు.* సంఘం దాని బోధనా సౌరభాన్ని బట్టి ఎలాంటి ఆకర్షణ కనబరుస్తున్నదో యెషయా వ్రాస్తున్నాడు:

> ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి – యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు (3 వచనం).

అందుచేత యెరూషలేములోని ప్రభువుయొక్క మందిరమునుండి ప్రభువు యొక్క వాక్కు బయలు వెళ్ళు దినము ఒకటి వస్తుందని ఆ దినము గురించి దర్శనమును చూడడం జరిగింది.

ప్రజలు వచ్చి ప్రభువు యొక్క ధర్మశాస్త్రాన్ని స్వీకరిస్తారని ఎందుకంటే యెరూషలేమునుండి బయలువెడలే ఈ ధర్మశాస్త్రం ద్వారానే వారు ప్రభువు మార్గములో నడవగలరు అన్న నిరీక్షణ వారికి కలుగుతుంది కాబట్టి ఇక్కడ యెరూషలేమును గురించి ప్రత్యేకముగా ప్రస్తావించబడింది. ఎప్పుడైతే "అంత్యదినాలు" ప్రారంభమవుతాయో యిక నూతన శకం ప్రారంభమైందంటూ ప్రతి ఒక్కరు యెరూషలేము వైపు కన్నులెత్తి చూస్తారు. "... ధర్మశాస్త్రం సీయోను నుండి బయలు వెడలుతుంది. మరియు ప్రభువు వాక్యం యెరూషలేమునుండి బయలువెడలుతుంది ..." (3 వచనం).

*మూడవదిగా. సంఘం యొక్క సౌందర్యం వర్ణించబడడం దాని శాంతి అభివృద్ధిని బట్టి జరిగింది:*

> ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును అనేక జనములకు తీర్పుతీర్చును వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు జనంమీదికి జనము ఖడ్గమెత్తక యుండును యుద్ధము చేయ నేర్చుకొనుట ఇక మానివేయును (4 వచనం).

మరోవిధముగా చెప్పాలంటే భూమిపై శాంతి కేవలం సంఘము ద్వారానే సాధ్యమవుతుంది అని.

యెషయా తన ప్రవచనంలో ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని చూచాడు అదేమనగా ప్రపంచంలో వున్న దేశాల ప్రజలందరు దేవుడు వారికి జీవితాల్లో చూపిన ప్రభావం వల్ల శాంతి సమాధానాలతో జీవించబోతున్నారు. వారు ప్రవేశింపబోవుచున్న సంఘం అనగా దేవుని రాజ్యం శాంతి సమాధానాలకు నిలయముగా వుంటుంది గాని విభజనలు యుద్ధాలు వుండనే వుండవు. వారు యుద్ధాలు చేసే గుంపులుగా విభజన పొందరు, కాని ఆత్మీయంగా ఐక్యపర్చబడి ఎంతో సభ్యతతో జీవిస్తారు. యెషయా అలంకార ప్రాయంగా మాట్లాడుతూ యుద్ధోపకరణములు, శాంతి పనిముట్లుగా సమాజంలో మారిపోతాయని వివరించాడు.

సంఘం ఎంతో సుందరంగా ఎంతో మహిమోన్నతంగా విలసిల్లుతుంది. పర్వతాలన్నింటిలో కల్లా గొప్ప ఆకర్షణీయంగా తయారవుతుంది. దాని గొప్పతనాన్ని ప్రపంచ దేశాల ప్రజలు చూచి దాంట్లో ప్రవేశిస్తారు. దాని సౌందర్యం దానికున్న పేరు ప్రతిష్ఠలను బట్టి వుంటుంది, అక్కడనుండి వెడలుచున్న బోధలపై యుంటుంది. అది శాంతిని ఎలా ప్రతిపాదిస్తుందో దానిమీద ఆధారపడి యుంటుంది. ప్రభువు యొక్క సంఘానికి ఎంతో బాధ్యతాయుత్తమైన పరిచర్య ఈ భూమిపై యున్నది. ఇది లోకమంతటిలోనికి దేవుని ధర్మశాస్త్రాన్ని పంపిస్తుంది. దేవుడు తన శాంతి సమాధానాలతో నింపి పర్వతాలన్నింటి కంటే ఎత్తుగా సంఘాన్ని హెచ్చించాడు.

## ❖❖❖ వెలుగులో జీవించుట ❖❖❖
## (2:5-22)

ఈ వాక్యభాగంలో ఎంతో అందమైన అభ్యర్థన యున్నది "యాకోబు వంశస్థులారా, రండి మనము యెహోవా వెలుగులో నడుచుకొందము" (5 వచనం). ఈ ఆకర్షణీయమైన పదానికి మనపై వున్న ప్రభావాన్ని ఆలోచించండి. ప్రభువు యొక్క వెలుగులో ఎవరైనా ఒక రెలానడువగలరు? ఇవ్వబడిన గద్దింపుల నుండి మనం గ్రహించగల్గినదేమంటే అలాంటి నడక అనగా ఏంటోనని.

*అదేమనగా ప్రభువుయొక్క సత్యపు వెలుగులో ఆయన నడిపింపునీడలో ఒకరు జీవితాన్ని గడపడం అని.* ఇక్కడ "వెలుగు" అనగా ప్రభువునుండి వెలువడుచున్న సత్యము మరియు నీతి అని అర్థం. దేవుడు సత్యము, ప్రేమ, మంచితనము, నీతియై యున్నాడు. ఎవరైతే ఆయన వెలుగు అనే స్వభావంతో జీవిస్తారో ఆయన జీవించినట్లుగా జీవిస్తారు. మనం ఆరాధించే దేవుని స్వభావాన్ని మనం ధరిస్తాము.

*ప్రభువు ప్రేమలో నడవడమంటే యింకా ముందుకు ఆలోచిస్తే ఆయనకు చెందవలసిన రీతిగా సత్యముతో మనం ఆరాధించాలి అని.* ప్రజలు విగ్రహారాధన వైపుకు తిరిగినారు, యెషయా యిలా అన్నాడు "వారి దేశము విగ్రహములతో నిండియున్నది వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసిన దానికి నమస్కారము చేయుదురు" (8 వచనం). ప్రభువు తన ప్రజలను నడిపిస్తారు తనను వారు జ్ఞాపకం చేసుకోవడానికి ఆయనకు చెందవలసిన కృతజ్ఞతాస్తుతిని వారు ఆయనకు సమర్పించడానికి యూదా మీదికి తీర్పుదిగివచ్చినప్పుడు

దాంట్లో వున్న విగ్రహాలు మాయమైపోతాయి (18 వచనం). చిట్టచివరకు ప్రజలు నిజమైన దేవుణ్ణి గుర్తిస్తారు.

*అనగా మనకు కావలసిన నిజమైన శక్తి కొరకు దేవుని మీద పూర్తిగా ఆధారపడుట మనకు సంపదలు.* సైన్యాలు బాగా సమకూడి ఆశీర్వాదాలు చేకూరుతున్నాయంటే యికమనం ధనధన్యాల మీద రథముల మీద మన నమ్మకాన్ని నిల్పుతాము. ఆధారపడి యుంటాము యెషయా యిలా అంటున్నాడు "వారి దేశము వెండి బంగారములతో నిండియున్నది వారి ఆస్తి సంపాద్యమునకు మితిలేదు వారి దేశమువెండి గుఱ్ఱములతో నిండియున్నది వారి రథములకు మితిలేదు" (7 వచనం). ఇక వారు వారికి లభించిన ఆశీర్వాదాలను ఆరాధించడం మొదలు బెట్టారు అంతేగాని అవన్ని యిచ్చిన దేవునికి స్తుతి, కృతజ్ఞతలు తెలియచేయడం మర్చిపోయారు.

*వెలుగులో నడవడమంటే దేవునియందలి విశ్వాసముంచి ఎంతో విధేయతా జీవితం జీవించడం సంపన్న వర్గానికి చెందినవారు బాగా విర్రవీగే స్వభావం, గర్వం, ఉప్పొంగిపోవడం.* బీదలను తక్కువ చూపుచూడడం జరుగుతుంది. దేవుడిలా అన్నాడు "నరుల అహంకారదృష్టి తగ్గింపబడును మనుష్యుల గర్వము అణగద్రొక్కబడును ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును" (11 వచనం). త్వరలో తీర్పుదినం రాబోతుంది. గర్విష్టులను కిందకులాగి వేయడం జరుగుతుంది, దీనులను పైకెత్తడం జరుగుతుంది. దేవుడింకా యిలా అంటున్నాడు "అహంకారాతిశయముగల ప్రతిదానికిని ఔన్నత్యము గల ప్రతిదానికిని విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు అవి అణ గద్రొక్కబడును" (12 వచనం).

యాకోబు యింటికి యెషయా మనవి నివేదన ఏమంటే వారు వెలుగులో నడువవలెనని దేవుని యొక్క సత్యపు వెలుగు కిరణాలు, ఆయనను వారు ఆరాధించుటయు, ఆయన శక్తి వారి మీద పడునట్లు వారు ఎంతో తగ్గింపుతో విధేయతా భావంతో వారి ప్రవర్తనలో వారి వైఖరిలో ఆయన స్వభావాన్ని కనబర్చాలని యెషయా వాంఛ. ఒక్క మాటలో చెప్పాలంటే వారు సేవిస్తున్న దేవుని స్వభావ లక్షణాలను వారు వారి జీవితాలలో కనబరచవలెనను నదియే మరి మనము కూడ యెషయా యొక్క అభ్యర్థనను మనసారా ఆహ్వానిస్తూ మన జీవితాలపై కూడ దేవుని ముఖవర్చస్సు ప్రకాశించునట్లును, ఆయన వెలుగు ఆయన నిత్య స్వస్థతా కిరణాలు ఆయన కాంతి మనమీద ప్రసరించుటకు పాత్రులముగా జీవిద్దాము.

## ❖❖❖ ఇశ్రాయేలుకు అందిన ఉత్తరాలును చదువుట ❖❖❖
## (3వ అధ్యాయం)

దేవుని ప్రజలు ఆయనను విడిచి వారివారి మార్గాలకు తొలగిపోయారు అందువల్ల వారిపైకి ఆయన ఉగ్రత దిగిరానుంది. యెషయా అంటున్నాడు "యెరూషలేము పాడైపోయెను యూదా నాశనమాయెను యెహోవా మహిమగల దృష్టికి తిరుగుబాటు చేయునంతగా వారి మాటలును క్రియలును ఆయనకు ప్రతికూలముగా ఉన్నవి" (8 వచనం).

వారివారి అవిధేయత తద్వారా సంభవింపబోవుచున్న శిక్షనుగూర్చి చదివిన ప్రతివారు వారికిని ప్రభువుకు మధ్యగల సంబంధ బాంధవ్యాలను గూర్చిన నిగూఢసత్యాలను చూడాలని

ఉద్దేశం వ్యక్తం చేయబడింది. రండి మనం చూద్దాం, విందాం, నేర్చుకుందా!

*మొట్టమొదటిగా మనం గమనించాల్సిన విషయమేమంటే ప్రస్తుతం వారున్న విచారకరమైన పరిస్థితులు వాళ్లు చేతులారా కొనితెచ్చుకున్నవే.* వాళ్లకై వాళ్ళే ఈ దుస్థితిని తెచ్చుకున్నారు. వారి వ్యక్తిగత బాధ్యత దీంట్లోయున్నది. ప్రతివ్యక్తి తన యొక్క భవిష్యత్ విషయమైన నిర్ణయం వారే చేయాలి. యెషయా ఇలా అంటున్నాడు "మీకు మేలు కలుగునని నీతిమంతులతో చెప్పుము వారు తమ క్రియల ఫలము అనుభవింతురు. దుష్టులకు శ్రమ, వారి క్రియల ఫలము వారికి కలుగును" (10, 11 వచనాలు). అన్ని కాలాల్లో అన్ని పరిస్థితుల్లో అన్ని సందర్భాల్లో ఏ మార్గాన్ని అవలంబించాలో అన్నది ప్రతి హృదయం నిర్ణయించుకోవాలి.

*రెండవదిగా, పాపమనేది భౌతికంగాను, ఆత్మీయంగాను మనకు నష్టము కలిగిస్తుందన్న వాస్తవాన్ని గ్రహించాలి.* ఈ దేశం యిలా నష్టపోయింది అంటే దానికి కారణం ఏదో బైటనుండి వచ్చిన పరాయి శత్రువు కారణం కాదు గాని వారివారి జీవితాల్లో నీతి నియమాలు క్షీణించిపోయిన కారణంగా జరిగింది. యెషయా అంటున్నాడు,

> ఆలకించుడి,
> ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
> పోషణమును పోషణాధారమును
> అన్నోదకముల ఆధారమంతయు పోషణమంతయు ...
> యెరూషలేములోనుండియు యూదాదేశములో నుండియు తీసివేయును ...
> ప్రజలలో ఒకడిట్లును మరియొకడట్లును ప్రతివాడు
> తన పొరుగువానిని ఒత్తుడు చేయును (1–5ఎ వచనాలు).

పాపమునేది మన ఆత్మకు ప్రాణానికి, శరీరానికి కుళ్లును కలిగిస్తుంది, చివరకు మన పట్టణాలకు సైతం.

*మూడవదిగా నిర్దేవత్వం అనేది అమాంతంగా ఎక్కడనుండో వచ్చి పడదు. కాని సంఘంగాని దేశంగాని వాటంతట అవే దాంట్లో దూరతాయి.* ఏ దేశానికైనా ఏమి సంభవించినా అది కేవలం దాని నాయకులపై ఆధారపడుతుంది. నాయకులెలా నడిపిస్తారో దేశం కూడ అదేమాదిరి నడుస్తుంది. యెషయా యిలా అంటున్నాడు "యెహోవా తన జనుల పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చుచున్నాడు. మీరే ద్రాక్షలతోటను తినివేసితిరి మీరు దోచుకొనిన దరిద్రుల సొమ్ము మీ యిండ్లలోనే యున్నది" (14 వచనం). యూదా నాయకుల్లో అత్యాశ ఎక్కువైంది. వారు ప్రజలకు సేవచేయాల్సింది, బదులుగా ప్రజలను మోసంచేస్తున్నారు.

*నాల్గవదిగా, ప్రజలువారి పాపం పట్ల సిగ్గులేనితనంగా ఎప్పుడైతే ప్రవర్తిస్తున్నారో, వారిలో నీతి నియమాలు అడుగంటిపోయినట్టే.* యెషయా యిలా అంటున్నాడు "అల్పులు అణగద్రొక్కబడుదురు ఘనులు తగ్గింపబడుదురు కాబట్టి వారిని క్షమింపకుము" (9 వచనం). వారు దేవునినుండి ఎంతో దూరముగా వెళ్ళారు, వారి జీవితం అంతా పాపభూయిష్టమైంది అంతే కాదు బహిరంగంగా పాపం చేయడంలో రోడ్డునపడ్డారు. వారి ప్రవర్తన దుష్టత్వము నడతను వారు ఎన్నుకొనే విధానం చూస్తే వారు ఎంతో దిగజారిన స్థితికి జారిపోయారో అన్నది యిట్టే అర్థమవుతుంది. ఒక వ్యక్తి పొరపాటున పాపంలో పడవచ్చు తరువాత తప్పుతెలుసుకొని ఎంతోఘనుడై ప్రభువును వేడుకొనడం ద్వారా తిరిగి దేవునితో

విశ్వాసజీవితములో నడవవచ్చు – కాని ఈ నాయకులైతే బరితెగించి పాపానికి ఒడిగట్టడమే గాక ఆ విషయమై గర్వపడుచున్నారు. మొదటి పని క్షమాపణ పునరుద్ధరణకు దారితీస్తుంది గాని రెండవది నిందకు దైవశిక్షకు తీర్పుకు గురైనదై యుంటుంది.

*ఐదవదిగా, దేవుడు పాపాన్ని ఎప్పుడుశిక్షిస్తాడు* అన్న విషయం. మనం చూస్తున్నా తిరుగుబాటు చేసేవాడు తానెప్పటికి తిరుగుబాటు చేస్తూనేవుంటాడని అనుకోకూడదు ఎందుకంటే దేవుడు తనకాలంలో పాపులను శిక్షిస్తాడు. యెషయా అంటున్నాడు “వారు నీ త్రోవల జాడను చెరిపివేయుదురు. యెహోవా వాదించుటకు నిలువబడియున్నాడు జనములను విమర్శించుటకు లేచియున్నాడు” (13 వచనం). ప్రభువు అడిగాడు, “నా ప్రజలను నలుగగొట్టి మీరేమి చేయుదురు? బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు?” (15ఎ వచనం) అని ప్రభువును సైన్యముల కధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఏ పాపం కూడ చూచి చూడనట్లు ఉండదు. నిర్దేవులను దేవుడు వూరక విడువడు. సమస్త దుష్టత్వం నుండి దేవుడు తన ముఖాన్ని చాటు చేసుకొనుచున్నాడు.

మన మొక్క సారి పురాతన ఇశ్రాయేలు దాని పాపాన్ని చూస్తే యిక మనం ఏం చేయాలో తెలుసుకోగలం ఎందుచేతనంటే ఈ దినాల్లో యెషయా గ్రంథం మనకొక గొప్ప హెచ్చరిక గ్రంథంగా తయారైంది మనతో సూటిగా యిలా చెబుతుంది, “నీవు గనుక వారిలాగా చేస్తే వాళ్ళు శ్రమపడినట్లు నీవు పడతావు సుమా! జాగ్రత్త.”

## ❖❖❖ గర్విష్ఠులైన పిల్లలు ❖❖❖
## (3:16–4:1)

గర్వం అనేది మనవ్యక్తిత్వంలోని గొప్పపాపమని దాని త్యజించి నెట్టివేయాలని తొలగించి వేయాలని మనందరికి తెలుసు కాని ఈ గర్వం విశ్రవీగడం ద్వారా వచ్చే ఫలితాలు చూచేటంత దాకా అది ఎంత భయంకరమైనదో అన్న విషయాన్ని మనం తెలుసుకోలేం. ఎవర్నయినా యీ పిల్లలు ఫలాని యింటివారు అని గ్రహించాలంటే వారి ప్రవర్తనను బట్టి వారే కుటుంబానికి చెందిన వారో గుర్తించవచ్చు. ఎంత నమ్మకం, మంచి గుణలక్షణాలు గల పిల్లలను మనం చూచినట్లయితే వారి తల్లిదండ్రులు ఎటువంటి వారో యిట్టే గుర్తించవచ్చు.

గర్వం మనకు ఒక మారుతల్లి లాంటిదే. అటువంటి గర్వం తన కొడుకులకు కూతుళ్ళకు ఎలాంటి నడవడి నేర్పిస్తుందో ఈ క్రింది వాక్యభాగంలో చూడగలం.

*గర్వం అనేది దేవున్ని మనం లెక్కచేయకుండ చేస్తుంది.* గర్వంతో నిండుకొనియున్న మనం అనుకునేదేమనగా మనం మనస్వంతగా ప్రతి సమస్యను సరిచేయగలం. అది ఎలాంటి సమస్యైనా ఫరవాలేదనుకుంటాము. ఎవరైనా దేవుని సేవకులువచ్చి దేవుని చిత్తాన్ని తెలియజేస్తుంటే గర్విష్ఠుడు అనుకునేదేమంటే అతడు తనతో మాట్లాడడం కాదు యితరులతో మాట్లాడవలెనని. అంటే తనకు కాదు చెప్పేది యితరులకు చెప్పుకోవాలి అని అతడు ఇతరులలో వున్న పాపాన్ని గుర్తిస్తున్నాడు గాని తన పాపాలను అతడు గుర్తించడం లేదు.

*గర్వం అనేది ఒకడు తనను తాను హెచ్చించుకొనునట్లు చేస్తుంది.* గర్విష్ఠుడు దేవుణ్ణి ఆయన సింహాసనం నుండి దింపి అతడు దాన్ని ఎక్కేంత వరకు వెళ్ళతాడు. విశ్వమంతటికి తానే కేంద్రం అన్నంతగా తలస్తాడు. యెషయా కాలం నాటి ప్రజలేమనుకున్నారంటే దేవుడు వారిని

ఏలడం లేదనుకున్నారు. అంతా తమకోసమే బ్రతికినారు, యితరులకు వారి హృదయాల్లో తావే లేదు. ఒక వేళ యితరులు తమకు ఎలాగు ఉపయోగపడతారు. ఎదోవిధముగా అన్న భావం వారిలో లేనేలేదు. క్రైస్తవ్యంలో దేవుడు మానవుడయ్యాడు, మానవతా విధానంలో మనిషి దేవుడై కూర్చున్నాడు.

*గర్వం అనేది మనలనెంతవరకు మోసగిస్తుందంటే తిరుగుబాటు స్వభావమే ఉత్తమమైనదని మభ్యపెడుతుంది అని.* బాగా గర్విష్ఠియైన వ్యక్తి అంతా తనకు తెలుసు, అంతా తానే గొప్ప జ్ఞానవంతుడనని అందరిని అదరగొట్టి బ్రతకవచ్చని అనుకుంటున్నాడు. వీలైతే యితరులను కించపరచైనా నెట్టుకెళ్ళాలని ప్రయత్నిస్తాడు. గర్వం ఏమని చెబుతుందంటే ఎవరైనా మనకు అడ్డంతగిలితే వాళ్లని తొక్కేసిదాటుకుంటూ వెళ్ళిపోవాలని. దేవుడిలా అంటున్నాడు "నా ప్రజలను నలుగగొట్టి మీరేమి చేయుదురు? బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు? అని ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (15ఎ వచనం).

*గర్వం మనకు యింకా మనలెలా నమ్మిస్తున్నదంటే పాపశిక్షనుండి క్షమింపబడి తప్పించుకోగలమని* గర్విష్ఠులైన స్త్రీలకు తగిన శాస్తి జరుగుతుందని యెషయా చెబుతున్నాడు,

> మరియు యెహోవా సెలవిచ్చినదేదనగా – సీయోనుకుమార్తెలు గర్విష్ఠురాండ్రై మెడచాచి నడుచుచు ఓర చూపులు చూచుచు కులుకుతో నడుచుచు, తమ కాళ్లగజ్జలను మ్రోగించుచున్నారు; కాబట్టి ప్రభువు సీయోను కుమార్తెల నడినెత్తి బోడి చేయును యెహోవా వారి మానమును బయలుపరచును (16, 17 వచనాలు).

దీనులను హెచ్చిస్తానని గర్విష్ఠులను మట్టి గరపిస్తానని దేవుడెప్పుడు వాగ్దానం చేస్తూనే యున్నాడు. దేవుని ముందు మనం తగ్గించుకోనైన తగ్గించుకోవాలి లేదా ఆయన మన పైకి తేబోతున్న సిగ్గు అవమానాన్ని భరించడానికైన సిద్ధంగా వుండాలి. ఈ గర్విష్ఠులు గర్వాంధులైన స్త్రీలపై దిగివచ్చే అవమానం అనేది ఎలా వుంటుందో యిక్కడ చదవండి (16–26 వచనాలు). ఈ యొక్క వాక్య భాగము గర్వానికి ఎంత భయంకరమైన శిక్ష వస్తుందో అన్న విషయాన్ని మనకు వ్యక్తం చేస్తుంది. దేవుడు ఇలా అంటున్నాడు వారి యొక్క విలాసాలను తొలగించి దానికి మారుగా గొ్రడాలు తనం, వేదన, దు:ఖము, చివరకు చావును కూడ వారి మీదికి తీసుకొని వస్తానంటున్నాడు.

గర్వానికి సంతానం ఉంది, వారు ఎలాంటి వారంటే తల్లిని మించిన భయంకరమైన వారు, వారు దేవున్ని మరచి ఆయన చిత్తాన్ని నెట్టివేసి ఇతరులను నిందించి నిర్వచించి గర్విష్ఠి మనస్సుతో వుంటూ వారు కూడ క్షమించబడగలరని అనుకుంటారు. ఒకరు ఇలా అన్నారు ఎవరైనా ఒక కుటుంబమంతటిని పెండ్లి చేసుకుంటాడు కాని ఒకరిని మాత్రం కాదు, ఈ నానుడి భౌతికపరమైన వివాహములో ఎల్లప్పుడు నిజంకాక పోవచ్చు. కాని ఒక వ్యక్తి గర్విష్ఠుడై జీవితం నిండిపోయినప్పుడు ఇది వాస్తవం అని అర్థం అవుతుంది. గర్వంతోడి సభ్యత దుష్టులైన తలిదండ్రులను కలిగిస్తుంది. అలాగే కుటుంబం అంతా చెడులక్షణాలతో నిండి ఉంటారు.

## ❖❖❖ చిగురు యొక్క వయస్సు ❖❖❖
## (4:2-6)

పాపానికి శిక్ష గురించి మనం ఆలోచిస్తుంటే ఈ వాక్య భాగం ఎంతో మహిమాన్వితమైన భవిష్యత్తు గురించి ఒక దర్శన విధముగా చిత్రీకరిస్తుంది. యెషయా మెస్సీయాకు సంబంధించిన ప్రవక్తయైన మెస్సీయా వస్తాడని ఒక దర్శన ప్రాయంగా చూచాడు. "చిగురు" అనే మాట పాత నిబంధన అంతటిలో వాడబడింది.

దేవుడు తన కృపను బట్టి శిక్షను గురించిన వివరణ ఇస్తూ నీతిమంతులకు ఎంతో ప్రోత్సాహకరమైన సందేశాన్ని దాంట్లో ఇరికిస్తున్నాడు ఆయన పరిశుద్ధ స్వభావాన్ని బట్టి రక్షణను అందించడం పాపాన్ని ఖండించడం జరిగింది.

*ఎంతో మహిమ కరమైన సమయం రాబోతుంది.* ఆయన ఇలా అన్నాడు "ఆ దినమున యెహోవా చిగురు మహిమయు భూషణమునగును. ఇశ్రాయేలులో తప్పించుకొనినవారికి భూమిపంట అతిశయాస్పదముగాను శుభలక్షణముగాను ఉండును" (2 వచనం). ప్రవక్తల విధానమైన ఊహనుబట్టి చూస్తే ఈ "చిగురు" అనే మాట భూమి అంతటిని అందాల సుందరంగా వర్ణించినట్లు కనబడుతుంది. ఇది దేవుని రాక సమయంలో ఆయన తన శేషజనమును ఎంత పవిత్రీకరిస్తాడో అన్న విషయాన్ని సూటిగా తెలియజేస్తుంది.

శిక్షించే సమయం కూడ రాబోతుంది. ఈ యొక్క "చిగురు" ప్రభావం వల్ల ఈ శేషజనము "పరిశుద్ధులు" అని పిలువబడుచున్నారు. యెషయా ఇలా అన్నాడు "సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడినవానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో ధాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు" (3 వచనం). ఈ యొక్క "చిగురు" యెరూషలేమును పవిత్రీకరించి పరిశుద్ధిచేసి ఒక నీతి వంతమైన పట్టణంగా తిరిగి పునరుద్ధరిస్తుంది. ఈ సమయానికి దేవుడు "తీర్పుతీర్చు ఆత్మవలనను దహించు ఆత్మలవలనను ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషమును కడిగివేయునప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్యనుండి తీసివేసి దాని శుద్ధిచేయునప్పుడు" (4 వచనం). యేసు ఈ లోకానికి రావటంలో వున్న ప్రధానమైన ఉద్దేశం లోక పాపములను పరిహరించడానికి.

శాంతి యుతమైన సమయం త్వరలో రాబోతుంది. ఈ యొక్క చిగురు సమయం సందర్భంలో దేవుడు తన ప్రజల మధ్యకు రాబోతున్నాడు. ఆయన వారిని కాపాడి నడి పిస్తానని వాగ్దానం చేశాడు. మనం గమనించిన రీతిగా పగలు మేఘ స్తంభముగా, రాత్రి అగ్ని స్తంభముగా దేవుని క్షేమం కాపుదల ఆయన సన్నిధి తప్పక వుంటుందని ప్రవచింపబడినది. యెషయా ఇలా అంటున్నాడు "సీయోనుకొండలోని ప్రతి నివాసస్థలముమీదను దాని ఉత్సవ సంఘములమీదను పగలు మేఘధూమములను రాత్రి అగ్ని జ్వాలా ప్రకాశమును యోహోవా కలుగజేయును" (5 వచనం). దేవుడు మనకు ఆశ్చర్యదుర్గము, నీతిమంతులకు రక్షణ ప్రధాత అయ్యివుండగా అది ఎంత గొప్ప ఆదరణ! ప్రవక్త ఇంకా ఇలా అన్నాడు "పగలు ఎండకు నీడగాను గాలివానకు ఆశ్రయముగాను చాటుగాను పర్ణశాల యొకటి యుండును" (6 వచనం).

వాస్తవానికి ఏ విధమైన ఆశీర్వాదాల మనోహరత, అందం తన ప్రవచనంలో ఇమిడి వున్నాయో అన్న సంగతి యెషయాకు తెలియకపోయివుండచ్చు కాని క్రీస్తు యొక్క జీవితము

క్రొత్త నిబంధన సారాంశము అంతటి ద్వారా అది ఎదో మనం గ్రహించగలం, మనం అనుదినము దేవునితో నడవడం ద్వారా మరియు సంఘ జీవితములో మనం పాల్గొనటం ద్వారా మాత్రమే తెలుసుకోగలం. బహుశ యెషయాకు ఇది ఒక దర్శనం అయ్యివుండవచ్చు. కాని మనకైతే ఇది ఒక సహజమైనదై వుంటుంది. యెషయా ఎంతో ఆశ్చర్యంతో దీని గురించి తలంచాడు మాత్రమే మనమైతే దీని విషయమై ఎంతో అభినందిస్తూ ఆనందిస్తున్నాము.

---

సూచన

[1]ఈ చర్చను Eddie Cloer, *"The Church": The People of God's Purpose* (Searcy, Ark.: Resource Publications, 1997), 104-12 నుండి అనుసరించబడింది.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ విలువైనది ఏదో గుర్తించుట ❖❖❖ (2:18-20)

1870వ సంవత్సరంలో చికాగో నగరాన్ని అగ్ని కీలలు తాకాయి, బీభత్సం చేశాయి. ఆ సందర్భములో అక్కడ వున్న వ్యక్తి వ్రాసిన పుస్తకాన్ని నేను చదివాను. అతను ఇలా వ్రాశాడు అగ్నితో, దహించి పోతున్న పట్టణం నుండి పారిపోతున్నారు, వారివారి వస్తువులు తీసుకొని పోవాలని మరియు వారు సంపాదించుకున్న ఆస్తి పాస్తులను కాపాడు కోవాలని ఎంతో ప్రయత్నం చేశారు వారి బంగారమును విలువగల వస్త్రాలు ధనాన్ని కూడ కాపాడుకోవాలని ప్రయత్నించారు. ఏది ఎలాగున్నా అగ్ని వారి దరిదాపుల్లోకి వచ్చినందున వాటన్నిటిని విడిచి పెట్టి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పారిపోవలసి వచ్చింది. ఇంతలో వారి వెనుక నుంచి వచ్చేవారు వాటిని ఎత్తుకొని పోయారు. కొంత సేపటికి అగ్ని వారి మీద పడ్డప్పుడు వాటిని కూడ విడిచిపెట్టి పారిపోయారు. ప్రజలకు చావు సమీపించినప్పుడు ఆ విలువైన వస్తువులన్ని వృధాగా విలువలేనివిగా తయారయ్యాయి. అష్షూరీయులు యూదులపై దండెత్తినప్పుడు వారి దేవుళ్ళు దేవతలు వారికి ఏమియు సహాయం చేయలేక పోయారు. ఆ సందర్భములో దేవుని వైపు వారు తిరుగవలసి వచ్చింది.